
జిల్లా కేంద్రంలో ర్యాలీగా వెళ్తున్న ముస్లింలు


కోయిల్‌కొండలో..

త్యాగానికి ప్రతీక బక్రీద్

పాలమూరు/సాక్షి నెట్‌వర్క్: బక్రీద్ (ఈదుల్ జుహా) పండుగను గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జిల్లా కేంద్రంలోని వానగుట్ట రెహమానియా ఈద్గాలో వేలాదిమంది ముస్లింలు ఈద్ ప్రార్థనలు చేశారు. జామె మసీద్ ఇమామ్ మౌలానా హాఫిజ్ ఇస్మాయిల్ ఉదయం 9 గంటలకు ప్రత్యేక నమాజ్ చేయించారు. పండుగ ప్రాశస్త్యాన్ని ఖుత్‌బా రూపంలో వివరించి, పవిత్ర ఖురాన్ గ్రంథంలోని సందేశాలతోపాటు ప్రవక్త మహ్మద్ అలైహివసల్లమ్ ఆచరించిన ధర్మ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఖ్వామీ ఏక్తా కమిటీ తరపున ఈద్గా ఆవరణలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు. ఖౌమీ ఏక్తా కమిటీ ప్రధాన కార్యదర్శి రఫీఖ్ పటేల్ పట్టణంలోని జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఈద్ నమాజ్ అనంతరం ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదేశాల మేరకు భారీ బందోబస్తు నిర్వహించారు.

ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, డీఎస్పీ టి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

- హన్వాడలో ఆయా పార్టీల నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు.
- కోయిల్‌కొండ మండలంలో బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యాయాఖాన్, ఖాజా, ఇమ్రాన్, ముక్రం పాల్గొన్నారు.
- రాజాపూర్ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొప్పెరిబచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, నాయకులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.
- చిన్నచింతకుంట మండలంలోని నాయకులు ముస్లింలకు పండుగా శుభాకాంక్షలు తెలిపారు.
- అడ్డాకుల, మూసాపేట మండలాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు జి.ఇంద్రయ్యసాగర్, నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
- నవాబుపేట మండలంలో డీసీసీ ఉపాధ్యక్షుడు రంగారావు, జిల్లా కార్యదర్శి బంగ్లారవి, రాజేష్, శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.
- జడ్చర్లలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, వార్డుకౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
- మహమ్మదాబాద్‌లోని అన్ని గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి.
- గండేడ్ మండలంలో నిర్వహించిన వేడుకల్లో వెన్నాచేడ్ మసీద్ కమిటీ అధ్యక్షుడు శేఖ్ అలీ, టైలర్ పాష, ఇసాక్, మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.
- మిడ్జిల్‌మండలంలో పండుగ సందర్భంగ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
- భూత్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.
- బాలానగర్ లో బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
- దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నెశ్రీనివాస్‌రెడ్డి


హన్వాడలో..


రాజాపూర్‌లో..


దేవరకద్ర ఈద్గాలో..


అమిస్తాపూర్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్మన్ బస్వరాజ్ గౌడ్ తదితరులు


మిడ్జిల్ మజీద్ వద్ద..


వెన్నాచేడ్‌లో..


మహమ్మదాబాద్‌లో ..


బాదేపల్లి ఈద్గావద్ద ..


మూసాపేటలో ..


దేవరకద్ర చెన్నకేశవస్వామి ఆలయంలో..


గంగాపురం లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో..


జడ్చర్ల పట్టణంలో..

భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి

పాలమూరు/ సాక్షి నెట్‌వర్క్ : ఆషాఢ శుద్ధ ఏకాదశి(తొలి ఏకాదశి) వేడుకలను జిల్లా కేంద్రంలో గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. భక్తులు ఉపవాసాలు, ఏకాదశి దీక్షలు చేపట్టి తరించారు. ఆలయాల్లో ప్రత్యేక విశేష అర్చనలు, పూజలు చేశారు. కాటన్‌మిల్ ప్రాంగణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. సింహగిరిలోని లక్ష్మీ నరసింహస్వామి, రేణుకా ఎల్లమ్మ, పాత శివాలయం, రామాలయం తదితర ఆలయాల్లో విష్ణు సహస్ర నామ పారాయణ నిర్వహించారు. ప్రజల జీవితాల్లో ఆనందాలు నింపే పండుగలకు తొలి ఏకాదశి అని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బండ్లగేరిలో రుక్మిణి పాండురంగస్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు.

- జడ్చర్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. పట్టణంలోని సాయినగర్ సకలదేవతల ఆలయం, వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయాల్లోనూ వేడుకలు ఘనంగా జరిగాయి.


నవాబ్‌పేట మండలం కొల్లూర్‌లో పల్లకీ సేవా

లక్ష్మీచెన్నకేశవుడికి లక్షపుష్పార్చన

గంగాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుత్వికుల ఆధ్వర్యంలో లక్షపుష్పార్చన నిర్వహించారు. అమ్మవారికి సామూహిక కుంకుమార్చన చేశారు.

- నవాబుపేట మండలంలోని కొల్లూర్‌లో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చింతలపురి చిన్నియ్య స్వామి సమాధి చెంతకు నందీశ్వర స్వామి ఇంటి నుంచి పల్లకీసేవ నిర్వహించారు.
- బాలానగర్ మండలంలో తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు.
- దేవరకద్ర మండల కేంద్రంలోని వివిధ దేవాలయాల్లో ఘనంగా తొలి ఏకాదశి పూజలు నిర్వహించారు. చెన్నకేశవస్వామి దేవాలయంలో భక్తులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.



జిల్లా కేంద్రంలో తొలి ఏకాదశి సందర్భంగా కాటన్ మిల్లు సమీపంలోని ఆలయంలో వేంకటేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీ

మిడ్జిల్: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ నర్సింహా ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్‌లో సిబ్బంది వివరాలు తదితరాలను గురించి ఎస్‌ఐ రామ్‌లాల్‌నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. సిబ్బందికి సర్వీస్ సంబంధ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదుదారులందరికీ ఒకేరకమైన సేవలను అందించాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అధికారులతో, ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలని పేర్కొన్నారు. రోజువారీ కేసుల నమోదు శాతం పెంచాలని అన్నారు. తరచూ ప్రాపర్టీ, మానవ సంబంధ నేరాలకు పాల్పడేవారిపై సస్పెక్ట్ రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని తెలిపారు. స్టేషన్ రికార్డును ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని వివరించారు. సమయం దొరికినప్పుడు సిబ్బంది యోగా, వ్యాయమం వంటివి చేయాలని అన్నారు. డీఎస్పీ మహేశ్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.


సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ నర్సింహ

పీఆర్‌సీ ప్రకటించాలి



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పీఆర్‌సీని వెంటనే ప్రకటించి ఉపాధ్యాయులకు పదోన్నతి, బదిలీలు చేపట్టాలని తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు డిమాండ్ చేశారు. గురువారం సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒకరోజు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. సీపీఎస్ రద్దుపరిచి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొల్లం సునీల్‌కుమార్, గడ్డం బాబునాయుడు, కోశాధికారి రాజమోహన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కర్ణాకర్‌గౌడ్, మహిళా కార్యవర్గ సభ్యులు విద్యుల్లత, పద్మజ, రేణుక పాల్గొన్నారు.

క్లుప్తంగా

కార్యవర్గం ఎన్నిక

పాలమూరు: తెలంగాణ పబ్లిక్ హెల్త్ వైద్యుల సంఘం మహబూబ్‌నగర్ యూనిట్ నూతన కార్యవర్గాన్ని గురువారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ శివకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ నరేష్‌చంద్ర, కోశాధికారిగా డాక్టర్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా నరేష్, విజయలక్ష్మి, సృజన, శరత్‌చంద్ర, సంయుక్త కార్యదర్శిగా శిరీష, ప్రగతి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా అర్చన, మనుప్రియ, కన్వీనర్స్‌గా రమ్య, యాసీన్, రహ్మత్‌లతో పాటు కార్యనిర్వహక కార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు, సలహా కమిటీ సభ్యులు, కార్యనిర్వహక సభ్యులు తదితరులు ఎన్నికయ్యారు.

చదువుతోనే ఉన్నత స్థితి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: చదువుకుంటేనే ఉన్నత భవిష్యత్ ఉంటుందని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్ అన్నారు. గురువారం ముదిరాజ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో పదోతరగతి, ఇంటర్మీడియెట్‌లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ముడా చైర్మన్ గంజి వెంకన్న, మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకుడు సంజీవ్, బీజేపీ నాయకుడు ఎస్.పి.వెంకటేశ్, ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయబాబు, కార్యనిర్వాహక అధ్యక్షుడు జె.మధు, ప్రచార కార్యదర్శి, కార్యదర్శులు తాటి సత్యం, టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఎరుకలను గుర్తించాలి'

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఎరుకలను పాలకులు గుర్తించాలని రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎం.బాలయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక శ్రీనివాసకాలనీలో జిల్లా ఎరుకల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుని జయంతి నిర్వహించారు. ఏకలవ్యుడు విలువిద్యలో సాటిలేని నైపుణ్యం సాధించిన వీరుడని కొనియాడారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములు మాట్లాడుతూ ఎరుకల విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితంలో బాగా స్థిరపడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ వి.పాండు, సంఘం నాయకులు తిరుమల రాజు, భీమయ్య, హనుమంతు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ మండలంలో ఇంటింటి సర్వే

హన్వాడ: ప్రభుత్వం ఇటీవలె ప్రవేశపెట్టిన బీసీలకు రూ.లక్ష పథకం కోసం పార్టీ శ్రేణులు ఇంటింటా సర్వేలు మొదలు పెట్టాయి. అర్హులైన బీసీకులాలకు సాయం చేసేందుకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. దీంతో గురువారం మండల పరిధిలోని పోల్కంపల్లి సర్వే కార్యక్రమం మొదలు పెట్టారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ పూడ నరేందర్, రమణారెడ్డి, లక్ష్మయ్య, చెన్నారెడ్డి తదితరులు ఉన్నారు.


సర్వే చేస్తున్న నాయకులు

గోహత్యకు పాల్పడిన వారిపై కేసు నమోదు

జడ్చర్ల: బక్రీద్ పండుగ సందర్భంగా గోహత్యకు పాల్పడిన వారిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లెనిన్ తెలిపారు. పోలేపల్లి గ్రామంలో గురువారం అప్సర్ అనే వ్యక్తి గోవును హత్య చేసి మాంసాన్ని ఇతరులకు పంచుతుండగా తాము అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వివరించారు. ఈ మేరకు పశు వైద్య అధికారితో పరీక్షలు చేయించి, అప్సర్‌తో పాటు మరో 10 మందిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

పీయూ పేరు మార్చొద్దు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పీయూ పేరు మార్చొద్దని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కార్తిక్, పీయూ జేఏసీ చైర్మన్ బత్తిని రాము, బీసీ విద్యార్థి సంఘం పీయూ కన్వీనర్ తాయప్ప కోరారు. ఈ మేరకు గురువారం పీయూ వైస్‌చాన్స్‌లర్ లక్ష్మీకాంత్‌రాథోడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, మౌలిక వసతులు పెంపొందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటు అందించేలా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ పీయూ నాయకుడు పల్లెపాడు స్వామి, ఆయా సంఘాల నాయకులు మీసాల గణేష్, నరేష్, ఆంజనేయులు, వీరశేఖర్, నందీశ్వర్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే నవ భారత నిర్మాణం


బోయిన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

మిడ్జిల్: నవ భారత నిర్మాణం బీజేపీతోనే సాధ్యమని జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం బోయిన్‌పల్లిలో ఇంటింటికి తిరిగి బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుపతి, రామకృష్ణ, నరేష్, విష్ణు, సతీష్ ఉన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కండి

గండేడ్: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రెడ్డిపల్లి సర్పంచ్ నర్సింహరెడ్డి, ఎంపీటీసీ వెంకటేశం పేర్కొన్నారు. గ్రామంలో భూగర్భ డ్రెయినేజీ పనులు గురువారం ప్రారంభించి మాట్లాడారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, కృష్ణయ్య, మొగులయ్య, ఈశ్వరయ్య, రాములు, బుగ్గప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


డ్రెయినేజీ పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

సాయిచంద్ మృతి తీరని లోటు


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


జిల్లా కేంద్రంలో నివాళి అర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్, ప్రజాగాయకుడు సాయిచంద్ హఠాన్మరణం తీరని లోటని జాతీయ మాలల ఐక్యవేదిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూమర్ల నిరంజన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కంచిమి లక్ష్మణ్, కృష్ణయ్య, హేమచంద్రుడు, కాళిదాస్, పవన్‌కుమార్ ఉన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సాయిచంద్‌కు ఘన నివాళి అర్పించారు. ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రాందాస్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సింగిరెడ్డి పరమేశ్వర్, జిల్లా ఇన్‌చార్జి రాజగాని అశోక్ తదితరులు ఉన్నారు.

రాజాపూర్: రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతి ఎంతో బాధకరమని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కొప్పెరిబచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు.

కోయిల్‌కొండ: మండల కేంద్రంలో నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

జడ్చర్ల: గాయకుడు,కళాకారుడు సాయిచంద్ జడ్చర్లకు అల్లుడు. ఆయన మరణంలో విషాదం అలుముకొంది. వెలుగొమ్ములకు చెందిన చిత్ర మధుసూదన్‌రెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తెను సాయిచంద్ ప్రేమవివాహం చేసుకున్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సాయిచంద్ అకాల మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

అడ్డాకుల: సాయిచంద్‌కు గురువారం అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

భూత్పూర్: మున్సిపాలిటీలోని చౌరస్తాలో సాయిచంద్‌కు ఘనంగా నివాళులర్పించారు. చైర్మన్ బస్వరాజ్ గౌడ్, విండో చైర్మన్ అశోక్ రెడ్డి, డైరెక్టర్ గడ్డం రాములు, తదితరులు ఉన్నారు.


వెన్నాచేడ్‌లో ..


నవాబుపేటలో నివాళి అర్పిస్తున్న నాయకులు

మహమ్మదాబాద్: సాయిచంద్‌కు బీఆర్ఎస్ నాయకులు నివాళి అర్పించారు. ఆయా గ్రామాల పార్టీ నాయకు, దళితనాయకులు పాల్గొన్నారు.

గండేడ్: సాయిచంద్‌కు నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

నవాబుపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో సాయిచంద్‌కు ఘనంగా నివాళి అర్పించారు. సింగిల్ విండో చైర్మన్ నర్సింహులు, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, వైస్ ఎంపీపీ సంతోష్, రైతుబంధు చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య ఉన్నారు.

దేవరకద్ర: మండలంలో బీఆర్ఎస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఎంపీపీ రమాదేవి, జట్టి నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, వెంకటేశ్, బాల్‌రాజు, భాస్కర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి ఉన్నారు.

పాలమూరు: సాయిచంద్ మృతిపట్ల పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు . తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు.


అడ్డాకులలో..


భూత్పూర్‌లో..